క్లుప్తంగా

టీడీపీ నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌కుమార్

సత్తుపల్లి: టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌కుమార్ గురువారం సత్తుపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో పరిస్థితులపై ఆరా తీశారు. పార్టీ నాయకులు బొప్పన ప్రవీణ్‌కుమార్, కానూరు జయశ్రీ, మాణిక్య, బండారు రాజు, పోట్రు వెంకటరామారావు, తిమ్మిరెడ్డి రాంబాబు, వినుకొండ రమేష్, కనకపూడి నాగార్జున, తుమ్మలపల్లి రాజేశ్వరరావు, మల్లూరు మోహన్, కొంగర చెన్నాకేశవ, దారా ప్రసాద్, పోట్రు సరస్వతి, రమ్య పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం..



సత్యనారాయణపురంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి తెలిపారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం మండలంలోని తక్కెళ్లపాడు, సత్యనారాయణపురం గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, వెంకట్రావు, జానీబాషా, వెంకటనర్సయ్య, రాజేష్, బాబురావు, కమలాకర్, పిచ్చిరెడ్డి, వెంకటరత్నం, బోస్, వెంకటనారాయణ, శివయ్య తదితరులు ఉన్నారు.

వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక



అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి



కార్యదర్శి దివ్య

వైరా: వైరాలోని గ్రేటర్ విజన్ లయన్స్ క్లబ్ 2023–24 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం వైరాలో నూతన కమిటీని పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రకటించారు. అధ్యక్షురాలిగా ఉండ్రు వరలక్ష్మి, కార్యదర్శిగా కొరకొప్పుల దివ్య, కోశాధికారిగా లగడపాటి లక్ష్మీరాజ్యం, వైస్ ప్రసిడెంట్‌గా తోటకూర శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ ప్రభాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్ గౌడ్, కిషన్‌రాయ్, భారతి, శివప్రసాద్, వంశీ, రామకృష్ణ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయినాధుని ఆలయాల్లో గురువారం ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయిబాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు బాబాని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో బండి వెంకటేశ్వరరావు, కొప్పు వెంకట సత్యప్రసాద్, యలమందల పద్మావతిలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులున్నారు.

వైభవంగా బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్ఠ

కారేపల్లి: మండలంలోని జైత్రాంతండా గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు వెంకటేశ్వర్లు, భద్రునాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయ్యేదెన్నడో..?



మత్కేపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనం

- ఏడేళ్లుగా నిలిచిన పంచాయతీ నూతన భవనాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని పలు గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలు ఎప్పుడు పూర్తవుతాయో తెలియటం లేదు. పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు నిధుల సరిపడక పనులు సగంలోనే నిలిచిపోయాయి. ఇలా అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

చింతకాని: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు భవనాలు సక్రమంగా లేకపోవటంతో గ్రామ పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.16 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో ఏడేళ్ల క్రితం నూతన భవన నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్లు నిధులు సరిపడక నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేశారు.

మండలంలో పంచాయతీ పనుల వివరాలు..

చింతకాని మండలంలోని నేరడ, నాగులవంచ, జగన్నాథపురం, ప్రొద్దుటూరు, కొదుమూరు, పాతర్లపాడు, గ్రామాల్లో నిర్మిస్తున్న భవనాలకు ఫ్లోరింగ్, విద్యుత్, టాయిలెట్లు, డోర్లు, పెయింటింగ్ వంటి పనులు మిగిలిపోగా చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో స్లాబ్ వరకు మాత్రమే నిర్మించారు. మత్కేపల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీ భవనం పశువులకు నిలయంగా మారిందని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీ భవన నిర్మాణంపై గ్రామప్రజలు ఇటీవల గ్రామ పర్యటనకు విచ్చేసిన కలెక్టర్‌కు విన్నవించారు.

పనులు ప్రారంభించక.. అద్దె భవనాల్లోనే పాలన..

మండలంలో నూతనంగా ఏర్పాటైన పలు గ్రామ పంచాయతీల్లో.. గాంధీనగర్‌కాలనీ, తిరుమలాపురం, రేపల్లెవాడ, నర్సింహాపురం గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులను ఇంకా ప్రారంభించలేదు. దీంతో పాలకులు ప్రస్తుతం అద్దె భవనాల్లో పాలన సాగిస్తున్నారు. అద్దె భవనాల్లో పాలన సాగించటం ఇబ్బందికరంగా ఉందని కొత్తగా ఏర్పాటైన పంచాయతీలకు కూడా పూర్తి స్థాయిలో నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తి భవన నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చే విధంగా ఆలోచన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పాత పాఠశాల భవనంలో పాలన సాగిస్తున్న పాలకవర్గ సభ్యులు

పనులు పూర్తి చేస్తాం..



గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణాలకు ఈజీఎస్ నుంచి మంజూరైన నిధులతో పనులను చేపట్టడం జరిగింది. మిగిలిపోయిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ఒక్కో పంచాయతీ భవనానికి రూ.3 నుంచి 5 లక్షల వరకు నిధులు అవసరమవుతాయి. అసంపూర్తిగా ఉన్నటువంటి నిర్మాణ పనులకు గ్రామ పంచాయతీ నిధులను వెచ్చించి గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పూర్తి చేస్తాం.

– సీహెచ్.రాంబాబు,
మండల ఇన్‌చార్జ్ ఏఈ, చింతకాని

ఇబ్బందిగా ఉంది..



గ్రామ పంచాయతీలకు నూతనంగా నిర్మిస్తున్న భవనాలు పూర్తి కాకపోవటంతో అద్దె భవనాల్లో పాలన సాగించటం ఇబ్బందిగా ఉంది. గ్రామ పంచాయతీ పరిధిలో సమావేశాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించాలంటే అసౌకర్యంగా ఉంటుంది. గ్రామ పంచాయతీ పాలనను దృష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

– తిరుపతి కొండలరావు,
గ్రామసర్పంచ్, మత్కేపల్లి

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



మధిర: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

మధిర: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రైతాంగ ప్రయోజనాలకు పెద్దపీట వేశారని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మధిర పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో గురువారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ రమాదేవి, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

ఎర్రుపాలెం: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. గురువారం మండలంలోని రేమిడిచర్ల, ఎర్రుపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. మండల కేంద్రానికి చెందిన కోట సతీష్ ఇటీవల మృతి చెందడంతో ఆయనకు పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును సతీమణి కోట కవితకు అందించారు. అనంతరం గ్రామంలోని రింగ్‌సెంటర్‌లో మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డికి చెందిన కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. రేమిడిచర్ల గ్రామంలో వివాహాలకు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచ్‌లు యరమల భాస్కరరెడ్డి, మొగిలి అప్పారావు, చెన్నంరాజు పురుషోత్తంరాజు, సొసైటీ చైర్మన్లు శెట్టిపల్ల మదన్‌రెడ్డి, అనుమోలు సాంబశివరావు, నాయకులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, వెంకటనారాయణ, బాలరాఘవరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సండ్ర



మంత్రి సబితా ఇంద్రారెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లి: పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలనే ఆలోచనతో రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి ఆయన స్వగ్రామమైన వేంసూరు మండలం కందుకూరులో బండి సోమకాంతమ్మ పేరుతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాలకు ప్రభుత్వపరమైన అనుమతులు జారీ చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే, సత్తుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆతర్వాత నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.43 కోట్లు మంజూరు చేయడంపై సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని నీలాద్రి, తాళ్లూరు వెంకటాపురం, సత్తుపల్లిలోని హనుమాన్‌నగర్‌లో ఆలయాల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.

'కంటి వెలుగు' ప్రతిష్టాత్మకం



లాలాపురంలో వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్

కొణిజర్ల: 'కంటి వెలుగు' ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పేర్కొన్నారు. మండలంలోని లాలాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నిరుపేదలకు విలువైన కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ల అద్దాలను అందిచడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతాని వెంకటేశ్వర్లు, 18, 19 వార్డు కౌన్సిలర్లు ధనేకుల వేణు, ఇమ్మడి రామారావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తారాబీ, బీబా సాహెబ్, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, పీహెచ్‌సీ వైద్యాధికారి రాణి సురేష్, బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, నాయకులు కోటేశ్వరరావు, రాజేష్, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పావని

వైరారూరల్: వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. సమావేశంలో వివిధ శాఖ అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వ్యవసాయశాఖ నుంచి ఏఓ ఎస్.పవన్‌కుమార్ మాట్లాడుతుండగా.. ఇటీవల అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులకు పరిహారం ఇంకా అందలేదని ప్రజాప్రతినిధులు అడుగగా.. స్పందించిన ఈఓ పంట నష్టపోయిన రైతుల వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించామని త్వరలోనే పరిహారం అందుతుందన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు తమ ప్రగతి నివేదికను వినిపిస్తున్న క్రమంలో.. ప్రజాప్రతినిధులు కలగజేసుకుని ఇటీవల ఈదురు గాలులతో కురిసిన వర్షాలకు గ్రామాల్లో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. తక్షణమే విద్యుత్ స్తంభాలు విరిగిన ప్రదేశాల్లో నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పల్లెల్లో వీధి లైన్లను 3కేవీ విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. త్వరలోనే సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తమ ప్రగతి నివేదికను వినిపిస్తున్న క్రమంలో.. విప్పలమడక గ్రామంలో సుమారు 5 రోజులుగా తాగు నీరు సరఫరా కాక ప్రజలు అల్లాడిపోతున్నారని సర్పంచ్ జాన్‌పాషా అన్నారు. అదే విధంగా భగీరథ నీరు కూడా అపరిశుభ్రంగా వస్తున్నాయని ట్యాంకులను శుభ్రం చేయించాలని, తాగునీటి సరఫరాపై గ్రామ స్థాయి సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకుడుగుంతలు, సోకిట్స్ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని విప్పలమడక, కోస్తాల, తాటిపూడి సర్పంచులు జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, జెడ్పీటీసీ కనకదుర్గ, ఎంపీడీఓ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంఘం ఎన్నికలు నిర్వహించుకోవాలి



పశు వైద్యాధికారిణి మమత

కల్లూరు: ప్రాథమిక గొర్రెల సెంపకందారుల సహకార సంఘాల ఆడిట్, ఎన్నికలు నిర్వహించుకోవాలని పశు వైద్యాధికారిణి కె.మమత సూచించారు. గురువారం విలేకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మండలంలో ఉన్న 18 సహకార సంఘాలలో చాలా సొసైటీలలో కొత్తగా ఎన్నికలు నిర్వహించారు. మరికొన్ని సొసైటీలలో ప్రక్రియ పూర్తి కావస్తుందన్నారు. కల్లూరులోని శ్రీ గోకులకృష్ణ సొసైటీకి సంబంధించి 5 సంవత్సరాల కాల పరిమితి దాటినా ఇంకా ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. కల్లూరు సొసైటీ ఆధ్వర్యంలో వెంటనే నూతనంగా ఎన్నికలు జరపాలన్నారు. ప్రామోటర్, చీఫ్ ప్రమోటర్‌తో పాటు 9 మంది సభ్యులతో సొసైటీ ఏర్పాటు కావాల్సి ఉంటుందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులు తమ ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అందించాలని సూచించారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని శాంతినికేతన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎం.మమంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ట్రెండ్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రెండ్స్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఖాసీం

కొణిజర్ల: ఉపాధి హామీ పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకుండా ఉపాధి చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు గారుస్తున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం విమర్శించారు. గురువారం మండలంలోని పెద్ద రాంపురం, గుబ్బగుర్తి, రామచంద్రాపురం గ్రామాలలో ఆ సంఘం నాయకులు పర్యటించి ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ, ఉపేందర్, వరమ్మ, భూలక్ష్మి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి



నిరుద్యోగ మార్చ్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు

సత్తుపల్లిటౌన్: ఈ నెల 27న ఖమ్మంలో జరగనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు పిలుపు నిచ్చారు. స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సన్నాహక సమావేశంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు, నంబూరు రామలింగేశ్వరరావులు మాట్లాడుతూ.. ఎన్నో ఆశలతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఉద్యోగులు, నిరుద్యోగులను తెలంగాణ ప్రభుత్వం నిలువునా మోసం చేసిందన్నారు. అనంతరం నిరుద్యోగ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, నాగస్వామి, పాలకొల్లు శ్రీను, నర్సింహారావు, కృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

స్వీపింగ్ మిషన్ ప్రారంభం



స్వీపింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ సంధ్యారాణి, ఎంపీడీఓ, ఈఓ తదితరులు

తల్లాడ: తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీలో స్వీపింగ్ మిషన్‌ను గురువారం సర్పంచ్ పాట్టేటి సంధ్యారాణి ప్రారంభించారు. నూతన టెక్నాలజీలో భాగంగా పంచాయతీ పరిధిలోని వీధులను శుభ్రం చేసేందుకు ఈ మిషన్‌ను రూ.3.50 లక్షలకు కొనుగోలు చేశారు. రూ.1.50 లక్షలను తల్లాడకు చెందిన ఎన్ఆర్ఐ దగ్గుల ప్రభాకర్‌రెడ్డి విరాళం అందించగా గ్రామ పంచాయతీ నుంచి రూ.2 లక్షలతో మిషన్‌ను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రవీంద్రరెడ్డి, గ్రామ పంచాయతీ ఈఓ ఉమ, ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంతారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జీవీఆర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.125 కోట్ల రుణాలు పంపిణీ

తల్లాడ: తల్లాడ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో రుణమేళా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఒక్క రోజే స్వయం 15 సహాయక సంఘాలకు రూ.1.25 కోట్ల రుణాలను అందజేశారు. ఖమ్మం ఆర్‌బీఓ డిప్యూటీ మేనేజర్ కె.రవీంద్ర చేతుల మీదుగా రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయట అధిక వడ్డీకి తీసుకొని అప్పులు పాలు కాకుండా ఎస్‌బీఐలోనే మహిళలు గ్రూపు రుణాల కింద రుణం పొందాలన్నారు. 10.5 శాతం వడ్డీతో రుణాలు పొంది తిరిగి సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఈ చీఫ్ మేనేజర్ సాయిరాం, ఏపీఎం శ్రీనివాస్, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎస్‌కె.ఇబ్రహీం, పీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ, బ్యాంక్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

గాలి దుమారం.. ఓ మోస్తరు వర్షం

పెనుబల్లి : మండలంలో గురువారం ఉదయం నుంచి ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. భారీ గాలి దుమారంతో తేలికపాటి జల్లులు పడ్డాయి. దీంతో ప్రధాన రహదారుల వెంట ఉన్న చెట్లు, గ్రామాల్లో చెట్లతో పాటు అక్కడక్కడ విద్యుత్ తీగలు తెగిపోయాయి.

ఉత్సాహంగా క్రీడా శిబిరం

బోనకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరం ఉత్సాహభరితంగా సాగుతుంది. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో మే 1 నుంచి కొనసాగుతున్న ఈ శిక్షణా శిబిరంలో 40 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ సభ్యులు పరంధామరెడ్డి, అక్బర్ అలీ గురువారం శిక్షణా శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. సౌత్ జోన్ యూత్ నేషనల్‌కు ఎంపికైన 10 మంది క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు కోచ్ అమిరేశ లింగయ్య తెలిపారు.

గుండెపోటుతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన బొర్రా రామారావు(61) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈయన మృతికి యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, కోటేశ్వరరావు, సర్పంచ్ పురుషోత్తం రాజు, ఎంపీటీసీ అప్పమ్మ సంతాపం తెలిపారు.

పీఆర్టీయూ సిద్ధాంతకర్త యాదగిరికి నివాళి

సత్తుపల్లిటౌన్: పీఆర్టీయూ సిద్ధాంతకర్త, వ్యవస్థాపకుడు సామల యాదగిరి ఉపాధ్యాయ లోకానికి అందించిన సేవలు మరువలేనివని పీఆర్టీయూ అధికార మాసపత్రిక ఉప సంపాదకుడు చిత్తలూరి ప్రసాద్ పేర్కొన్నారు. సత్తుపల్లిలోని పీఆర్టీయూ భవనంలో యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.ప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, ఏసురత్నం, రాములు, రత్నయ్య, మధుసూదనాచారి, లక్ష్మణాచారి, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల డిమాండ్




చింతకానిలో మండల సర్వసభ్య సమావేశం

చింతకాని: గ్రామాల్లో ఉన్నటువంటి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని బొప్పారం, గాంధీనగర్‌కాలనీ గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని సర్పంచ్‌లు మండిపడ్డారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇకనైన నీటిసమస్యను తొలగించి ప్రజలను ఆదుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవటంతో అధికారులు సమావేశాన్ని సాదాసీదాగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పూర్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ శ్యాంసన్, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల ఏఈ పాషా, మండల పశువైద్యాధికారి రాంజీ, చింతకాని విద్యుత్ ఏఈ వెంకన్న, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న లారీలు

పెనుబల్లి: మండలంలోని మండాలపాడు వాగు బ్రిడ్జిపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. బ్రిడ్జి వద్ద సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ, ఖమ్మం వైపు నుంచి సత్తుపల్లి వైపు వెళ్తున్న కంటైనర్ లారీలు గురువారం ఢీకొన్నాయి. అయితే, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోగా, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటపాటు భారీగా వాహనాలు నిలిచిపోగా, వీఎం బంజర్ పోలీసులు చేరుకుని లారీలను తొలగించి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

పోరాటాల ఫలితమే పోడు భూములకు పట్టాలు



సమావేశంలో మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

ఏన్కూరు: సుదీర్ఘకాల పోరాటాల ఫలితంగానే పోడు భూములకు హక్కు పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి ముందుకు వచ్చిందని సీపీఎం వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం తెలిపారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇస్తామని సర్వేచేసి గిరిజనులకే పరిమితం చేయడం సరైంది కాదన్నారు. గిరిజనేతరులకు కూడా హక్కు కల్పించాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి డి.నాగేశ్వరరావు, తిరుమలరావు, రాములు, లెనిన్, వెంకటేశ్వర్లు, చిన్నజోగయ్య తదితరులు పాల్గొన్నారు.